బిడ్డలకే కష్టం వచ్చినా అమ్మ మ సుతో ఆదుకుంటాను బాబు!''

"ఇలాగైతే 'వరకట్నం' చావు ం కూడా ఉండవాంటీ. భర్త వేధిస్తే పుట్టింట్లో ఆశ్రం ం ఉండదేమోనన్న భయంతో ఎంతోమంది ఆడపిల్ల ం ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మీరు కూడా తగిన ఓదార్పునిస్తే వాళ్ల జీవితం వాళ్లే బ్రతుకుతారాంటీ. మరి కొంతమందికి ఆదర్శం కూడా అవుతారు"

"నిజం బాబు..నువ్వు చెప్పింది అక్షరాలా సత్యం. ఆడపిల్లకి పుట్టింటి నుండే వచ్చే ఓదార్పే వెయ్యేనుగుల బలం. ఇది తప్పక నేను నా పిల్లలకి అందిస్తాను. సంఘం నుండి ఎటువంటి వ్యతిరేకత ఎదురైనా ఈ విషయంలో నేను భరిస్తాను" దృఢ నిశ్చయంతో అంటున్న ఇందిరమ్మను ప్రశంసగా మెరుస్తున్న కళ్లతో చూసాడు సారథి

**-కె.లలితా రాజ్ (ఒంగోలు)**

# వ్యక్తిత్వం

నేను రోజూ ఆఫీసుకె ళ్లలంటే మా ఇంటి నుండి బస్టాండ్‌కి ఓ అరమైె దూరం నడవాలి. 'నేను తొమ్మిది గంటలకి ఇ టి నుండి బయలుదేరి, తొమ్మిదిన్నరకు బస్టాం చేరుకుని తొమ్మిదిన్నరకు అక్కడికొచ్చే బస్సు క్కితే టైం ప్రకారం తను ఆఫీసుకి వెలుతుంది' ఇ రోజూ నా క్రమం తప్పని దినచర్య.

వారం రోజుల నుండి బ ండ్ ఎదురుగా కనిపించే దృశ్యం నాకు చాలా శ్చర్యం కల్గిస్తుంది. ఎందుకంటే బస్టాండ్ ఎదుర వేప చెట్టు క్రింద ప్రభుత్వం వారు అంగవైకల ఉన్నవారికి ఇచ్చే మూడు చక్రాల సైకిల్ మీ ఓ యువకుడు కూర్చుని రకరకాల ప్లాస్టిక్ వైర్స్‌తో అందమైన బుట్టలు, ప్లాస్టిక్ కుర్చీలు, అ కలు, ఇలా రకరకాలుగా వస్తువులు తయ ారు చేయటం, వారం నుండి గమ ని స్తున్నాను.

అతనికి ఓ చేయి ఓ క లు కూడా లేవు. అతను ఈ అ క లన్నీ ఓ చేతి సాయంతో, న ి సాయంతో చేస్తున్నాడు. చా ా మంది అతను తయారు చే న వాటిని ఎగబడి కొంటున్నారు.

నేను కూడా ఓ వైరు బ ుట్ట తీసుకుందామని అతని దగ్గ కి వెళ్ళాను. అతను నవ్వుతూ ''ఏం కావాలి మేడం' అన్నాడు.

ఓ పెద్దసైజు బుట్ట చూపి ి ''ఇది ఎంతకిస్తావ్?'' అడిగాను

అతను కాసేపు ఏదో లెక్కి చి ఇరవై రూపాయలు అవుతుం మేడమ్ అన్నాడు.

''రేటు ఎక్కువగా చెప్తున్నా రయ్యా!'' అన్నాను బేరమాడే ధోరణిలో. 'పదిహేనుకివ్వు'' అన్నాను.


''చదువుకున్నవారు మీరె అలా అంటే ఎలా మేడమ్. మీరు ఇదే బుట్ట ఏ సూపర్ బజార్‌లోనో అడిగితే ఖచ్చితంగా ముప్పైకి తక్కువుండదు. సరే తీసుకోండి'' అన్నాడు.

నేను మాట్లాడకుండా బు ట్ట అందుకుని డబ్బులిచ్చాను. నిజంగానే నేను ఇదే సైజు బుట్ట సూపర్ బజార్‌లో అడిగితే నలభై చెప్పా రు. అందుకే రెండు పదులిచ్చి చిల్లరకోసం నిలబడ్డాను.

అతను కాసేపు జేబులన్నీ వెదికి ''చిల్లర లేదు మేడమ్. మీ దగ్గర ఐదు రూపాయలు ఉంటే ఇవ్వండి'' అన్నాడు.

నేను లేదన్నాను. ''సరే రేపు ఇస్తాను రండి'' అన్నాడు.

నేను సరేనని వెనుదిరిగాను. మనసులో ఇక ఆ ఐదు రూపాయల గురించి ఆశ లేదు. ఎందుకంటే అతను తిరిగి ఇచ్చేది లేదు. నేను తీసుకునేది లేదు. అనుకున్నాను. నేను అతని దగ్గరికి ఆ ఐదు రూపాయల కోసం వెళ్ళలేదు.




ఓ పది రోజులు గడిచాక ఇలాంటి బుట్టే కావాలంటే నేను నా ఫ్రెండ్ కల్పన ఇద్దరం కలిసి అతని దగ్గరకెళ్ళాం.

నన్ను చూసి అతను పలకరింపుగా నవ్వి ''ఏంటి మేడమ్. నేను మీకు ఐదు రూపాయలు ఇవ్వాలి కదా! మరుసటి రోజు వస్తారని చూశాను. మీరు రాలేదు. పది రోజుల నుండి మీకోసమే ఎదురు చూస్తున్నాను'' అంటూ ఐదు రూపాయల కాయిన్ నా చేతిలో పెట్టాడు.

నాకు చాలా ఆశ్చర్యమనిపించింది. అతను గుర్తుపెట్టుకుని చిల్లర తిరిగివ్వటం. తర్వాత కల్పన బుట్ట తీసుకుని యాభై నోటు అంద చేతిలో పెట్టింది. అతను మిగిలిన డబ్బు ఇవ్వ తుంటే ''వద్దు ఉంచుకోండి'' అంది. నా మైంది. అది అతని పరిస్థితి చూసి జాలిపడుతో దని.

''ఉంచుకోవటమేమిటి మేడమ్? ఎందుకు అర్థమైంది. మీరు నన్ను చూసి జాలిపడుతున్నా కదూ! దేవుడు అందరిలా నాకు ఓ కాలు, చే ఇవ్వకపోయినా, బ్రతకడానికి ఈ విద్య ఇచ్చా అంతకంటే ఏం కావాలి! నేను అందరిలా హా గానే ఉన్నాను. నేను మీ దగ్గర ఇప్పుడు ఈ డబ్బు తీసుకుంటే నాకు నేను ముష్టివాడిలా ఫీలవుతా మీరు ఊరికే ఇచ్చే ఈ ముప్పై రూపాయల కం నేను కష్టంతో సంపాదించిన రూపాయి విలు నాకు ఎక్కువ'' అన్నాడతను.

''దయచేసి ముష్టివాళ్ళ మిమ్మల్ని పోల్చుకోకండి. ఈ రోజుల్లో కాళ్లు, చేతులు బాగా ఉండి, పనులు చేసుకోవడా వాళ్ళకి అవకాశమున్నా, కష్ట ఎందుకు పని చేయాలనే ఉ శ్యంతో వాళ్ళు అడుక్కు తింటున్నారు. మీకు చెయ్యి, కాలు లేకపోయినా కష్టపడి, వచ్చి విద్యని ఉపయోగించుకుంటూ సంతృప్తిగా జీవించగలుగుతు న్నారు. మీకు, వాళ్ళకి పోలికే మిటి? ఆత్మవిశ్వాసంతో ఏ ప అయినా సాధించగలవు మిమ్మల్ని చూస్తే అర్థవు తుంది'' అన్నాను.

''నువ్వు కాదే అలా అనాల్సింది నేను. క్షమించండి ప్లీజ్... మీ గురించి తెలియ మాట్లాడాను'' అంది కల్పన అతని చేతిలో ఉన్న మిగిలిన డబ్బు తీసుకుంటూ.

''అయ్యో...అంతమాట దేనికి?'' అంటూ స్నేహ పూర్వకంగా నవ్వాడు.

నిజాయితీతో కూడిన అతని వ్యక్తిత్వా మెచ్చుకోకుండా, అభినందించకుండా ఉండలేకపో యాను.

**-యన్.కృష్ణకుమారి**
**(కె.వేమవరం)**